జర్నలిస్ట్ వార్త
RNI NO :Title-Code :-TELTEL02102
తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...
సంపుటి - 1 సంచిక - 184 బుధవారం 10 జూలై 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-
Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ఈకేవైసీకీ తుది గడువు లేదు

**వంట గ్యాస్ ఈకేవైసీ డెడ్ లైన్ గడువుపై క్లారిటీ ఇచ్చిన కేంద్రమంత్రి**

ఏజెన్సీల వద్ద మాత్రమే ఈకేవైసీ నమోదు చేయాలన్న వాదన పైనా క్లారిటీ

2లో.

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.
వార్త KKR NEWS
ఎడిటర్ : బిర్రు కరుణాకర్
Cell: 9701249103

# ప్రభుత్వ పాఠశాలల్లో ఏం జరుగుతోంది..?

- ఎంతమంది అధికారులకు తెలుసు..?
- పరిశీలించడానికి అధికారులు వస్తూ వెళతారు
- వచ్చే ముందు ముందస్తుగా సమాచారం ఇస్తారు
- అప్పుడు నిర్వాహకులు అలర్ట్ అవుతారు
- ఇలాగైతే పాఠశాలల్లోని పరిస్థితులు బయటపడేదెలా..?
- ఆకస్మిక తనిఖీ అంటే చెప్పకుండా చేయడం
- సమాచారం ఇచ్చి పరిశీలించడమేంటి..?
- ప్రభుత్వ పాఠశాలలలో పరిశుభ్రత లోపించింది
- అపరిశుభ్రమైన వాతావరణం దర్శనమిస్తోంది
- వర్షాలు పడితే చాలు పాఠశాల ప్రాంగణమంతా బురదమయం
- అక్కడక్కడ జిల్లా కలెక్టర్లు మధ్యాహ్న భోజనం పరిశీలిస్తూ బస చేస్తున్నారు
- మెచ్చుకోవడానికి ఒక్కరోజు వండే వంటలు అవి
- పాఠశాలలో నిర్వాహకుల పిల్లలు చదవడం లేదు
- ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్నారా..?
- తల్లిదండ్రులకు మాత్రమే తెలిసిన నిజమిది
- పరిశీలించడానికి వచ్చిన అధికారులకు విద్యార్థుల ఎలా చెబుతారు
- విద్యార్థులు ధైర్యం చేసే ప్రసక్తే లేదు
- ఎవరి ఇష్టానుసారంగా వారు వ్యవహరిస్తున్నారు
- విద్యార్థులు ఇళ్లల్లో నుంచి టిఫిన్ బాక్సులు తీసుకెళ్తున్నారు
- గమనించిన తల్లిదండ్రులు పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు
- దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతుంది
- ఇలాంటి విషయాలపై కలెక్టర్ స్పందించాలి

వరంగల్, జులై 9,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. విద్యాశాఖ అధికారుల నజరు తగ్గడంతో విచ్చలవిడిగా పాఠశాల వ్యవహారం కొనసాగుతోంది. విద్యావ్యవస్థలో ఎవరి గోల వారిదే అన్న చందంగా పాఠశాల పరిస్థితులు తయారయ్యాయి. అప్పుడప్పుడు వడగాలుల వర్షం వచ్చి పోయినట్లు, విద్యాశాఖ అధికారులు పాఠశాలలు పరిశీలించడానికి వస్తూ, వెలుతూ ఉంటారు.

మిగతా 2లో.




# జస్ట్ అయిదేళ్లు

## ప్రపంచంలోనే పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ప్రధాని మోదీ



రష్యాలో పర్యటిస్తున్న ప్రధాని మోదీ
అక్కడి ఎన్ ఆర్ ఐ లతో సమావేశం
ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థ తీర్చి దిద్దుతాం
ఆ పదేళ్లలో ఎన్నో విజయాలు సాధించాం



2లో.



# పాలమూరుకు మహర్దశ

- వివిధ అభివృద్ధి పనులు సీఎం రేవంత్ శంకుస్థాపన
- సీఎం హెూదాలో తొలిసారి పాలమూరు రాక
- పాలమూరు యూనివర్సిటీలో పలు పనులు
- అకాడమిక్ బ్లాక్, గ్యాలరీ నిర్మాణం
- సంతోషం వ్యక్తం చేస్తున్న స్టూడెంట్స్

**రూ 396.09 కోట్లతో అభివృద్ధి పనులకు రేవంత్ శ్రీకారం**



మిగతా 2లో.

**మహబూబ్‌నగర్:జులై 9,(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం హెూదాలో తొలిసారి మహబూబ్‌నగర్ జిల్లాలో మంగళవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా రూ. 396.09 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పాలమూరు యూనివర్సిటీలో రూ. 42.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు, అలాగే రూ.13.44 కోట్లతో ఎస్టీపీ భవనానికి, అకాడామిక్ బ్లాక్, గ్యాలరీ పనులకు, ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.10కోట్లతో బాలికల హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు..

### దేవరకద్రలో డిగ్రీ కాలేజీ భవనం..

దేవరకద్రలో రూ.6.1కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మహబూబ్ నగర్ రూరల్ లో రూ.3.25 కోట్లతో చేపట్టనున్న కేజీవీబీ భవన నిర్మాణానికి, గండీడ్ లో రూ.6.2 కోట్లతో కేజీవీబీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ.37.87 కోట్లతో సీసీ రోడ్లు, స్టోరేజ్ ట్యాంక్ పనులకు, రూ.276.80 కోట్లతో ఎస్టీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీంతో యూనివర్సిటీ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.



# ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్నారు

## రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి మరీ కాంగ్రెస్ కండువా కప్పుతున్నాడు: కేటీఆర్

- పార్టీ ఫిరాయింపులకు శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ అని విమర్శ
- ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కఠినతరం చేస్తామని గాలికి వదిలేసిందని ఆగ్రహం
- దానం బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేశారని వెల్లడి
- అనర్హత వేటు పడేలా చట్టం తెస్తామని వారే ఫిరాయింపులకు పాల్పడుతున్నారు
- ఫిరాయింపులపై రాష్ట్రపతి, స్పీకర్‌ను కలుస్తామన్న కేటీఆర్

# ఏడు నెలలయ్యాయి హామీల అమలేదీ ?

## బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో కిషన్ రెడ్డి



2లో.

# జస్ట్ అయిదేళ్లు

## ప్రపంచంలోనే పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ప్రధాని మోదీ



**మాస్కో: జులై 9,(జర్నలిస్ట్ వార్త):** రాబోయే ఈ ఐదేళ్ల పదవీకాలంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారుస్తామని ప్రధాని మోదీ అన్నారు. ఇటీవలే మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశానని, మూడు రెట్ల వేగంతో పని చేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. రష్యా పర్యటనలో ఉన్న ప్రధానిరాజధాని మాస్కోలో ప్రవాస భారతీయుల ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇక్కడికి తాను ఒక్కడినే రాలేదని, 140 కోట్ల మంది ప్రేమను వెంట తీసుకొని వచ్చానని వ్యాఖ్యానించారు. అలాగే భారత్ సాధించిన విజయాలను ప్రపంచం గుర్తిస్తోందన్నారు.. భారత్ జీ-20 సదస్సును విజయవంతంగా నిర్వహించిందని.. డిజిటల్ పేమెంట్లలో సరికొత్త రికార్డ్‌లను సృష్టించామన్నారు. దేశం మారుతోందని ప్రపంచం మొత్తం మనదేశాన్ని గుర్తిస్తోందన్నారు.ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జిని నిర్మించాం.. పదేళ్లలో ముప్పై వేల కిలోమీటర్ల రైల్వే లైన్ల ఎలక్ట్రిఫికేషన్లు చేశాం .. పదేళ్లలో ఎయిర్ పోర్ట్‌ల సంఖ్యను రెట్టింపు చేస్తామని ప్రకటించారు. గత పదేళ్లలో జరిగిన అభివృద్ధి ట్రైలర్ మాత్రమే .. అసలు అభివృద్ధి ముందు ముందు ఉంటుందన్నారు. దేశాభివృద్ధిలో 140 కోట్ల భారతీయుల కృషి ఉందని.. సవాలు..సవాళ్లు నా డీఎన్ఏలో ఉన్నాయి. గత పదేళ్లలో దేశంలో జరిగిన అభివృద్ధిపై ప్రపంచమే ఆశ్చర్యపోయిందని గుర్తు చేశారు. ప్రపంచ ఆర్థిక వృద్ధికి భారత్ 15 శాతం సహకరిస్తోందన్న మోదీ.. 2014కి ముందు అంధకారంలో ఉందన్నారు. "ఇటీవల టీమ్ఇండియా టీ20 వరల్డ్ కప్ గెలిచిన సందర్భాన్ని మీరు ఇక్కడ సెలబ్రేట్ చేసుకొని ఉంటారు. గెలుపు కోసం వారు పడిన ఆరాటం.. అందుకు సాగించిన ప్రయాణమే వారి విజయం వెనుక ఉన్న అసలు కథ. ఈ రోజుల్లో యువత చివరి క్షణం (చివరి బంతి) వరకు ఓటమిని అంగీకరించడం లేదు. అలా ముందుకుసాగే వారినే విజయం వరిస్తుంది" అని రోహిత్ సేనను ప్రధాని కొనియాడారు. అలాగే మన ఇరు దేశాల సంబంధాలు బలోపేతం కావడంతో సినిమాలది కీలక పాత్ర అని చెప్పారు. ఈ సందర్భంగా అలనాటి ప్రముఖ నటులు రాజ్‌కపూర్, మిథున్ చక్రవర్తి ప్రస్తావన తీసుకొచ్చారు. వారి సినిమాలు రష్యాలో ప్రజాదరణ పొందాయని చెప్పారు.ఉక్రెయిన్-రష్యా యుద్ధం వేళ.. భారత విద్యార్థులు చిక్కుకుపోతే, వారిని కాపాడటంలో పుతిన్ సహకరించారని మోదీ గుర్తుచేశారు. ఈసందర్భంగా ఆయనతో పాటు రష్యా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. "భారత్-రష్యా నమ్మకమైన మిత్రులు. పరస్పర విశ్వాసం, గౌరవం ఆధారంగా ఈ స్నేహం కొనసాగుతోంది. రష్యాలో చలికాలంలో ఉష్ణోగ్రతలు ఎంత మైనస్‌లోకి పడిపోయినా సరే.. మన రెండు దేశాల మధ్య బంధం ఎప్పుడూ ప్లస్‌లోనే ఉంటుంది. అది మన స్నేహాన్ని ఆహ్లాదంగా ఉంచుతుంది. ఇప్పటివరకు నేను ఆరుసార్లు రష్యాలో పర్యటించాను. పుతిన్‌తో 17 సార్లు భేటీ అయ్యాను" అని తెలిపారు.ప్రతి భారతీయుడు దేశాన్ని మార్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాడు. భారతదేశ విజయాల గురించి ఎన్నారైలు గర్వంగా మాట్లాడుతున్నారని.. ఈ రోజు భారత్ చంద్రుని భాగంలోకి చంద్రయాన్ పంపింది. మరే ఇతర దేశం ఆ స్థాయికి చేరుకోలేదని గుర్తు చేశారు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను భారత్ కలిగి ఉందన్నారు. భారత్‌ను మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ప్రకటించారు.ప్రధానిగా మూడో సారి బాధ్యతలు చేపట్టిన మోదీ తొలిసారి రష్యాలో పర్యటిస్తున్నారు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య పలు అంశాలపై చర్చలు జరగనున్నారు, ఫైటర్ జెట్ %ాఖ%-57పై ఒప్పందం. భారతదేశంలో యాంటీ ట్యాంక్ షెల్స్‌ను తయారీ పరిశ్రమకు సంబంధించి ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది.

# ఈకేవైసీకీ తుది గడువు లేదు

**జులై 9,(జర్నలిస్ట్ వార్త):** గ్యాస్ వినియోగదారుల ఈకేవైసీ గడువు, ఇతర అంశాలపై కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పూరి మంగళవారం స్పష్టతనిచ్చారు. కొన్ని నెలలుగా గ్యాస్ కంపెనీలు ఈకేవైసీని చేపడుతున్నాయి. గ్యాస్ ఏజెన్సీల వద్ద మాత్రమే ఈకేవైసీ నమోదు చేయాలని కొన్ని కంపెనీలు పట్టుబడుతున్నాయంటూ కేరళ శాసన సభ ప్రతిపక్ష నేత వీడీ సతీశన్ కేంద్రమంత్రికి లేఖ రాశారు. ఈ లేఖపై కేంద్రమంత్రి స్పందించారు. బోగస్ కస్టమర్లను తొలగించేందుకే చమురు మార్కెటింగ్ సంస్థలు ఈకేవైసీ ఆధార్ అథెంటికేషన్ ప్రక్రియను చేపడుతున్నాయని తెలిపారు. గత ఎనిమిది నెలలుగా ఇది కొనసాగుతోందన్నారు. ఎల్పీజీ డెలివరీ సిబ్బంది గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేసే సమయంలోనే కస్టమర్ల వివరాలను వెరిఫై చేస్తారని తెలిపారు. వారి మొబైల్ ఫోన్లలోని యాప్‌తో వినియోగదారుల ఆధార్ వివరాలను నమోదు చేసుకొని ఈ ప్రక్రియను పూర్తి చేస్తారని తెలిపారు. అలాగే, కస్టమర్లు తమ సౌలభ్యం మేరకు దగ్గరలోని డిస్ట్రిబ్యూటర్ షోరూంకు వెళ్లి కూడా ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చునని తెలిపారు. అలాగే, చమురు మార్కెటింగ్ సంస్థల యాప్స్‌ను ఇన్‌స్టాల్ చేసుకొని సొంతంగా కేవైసీని అప్ డేట్ చేసుకోవచ్చని వివరించారు.కేవైసీ ప్రక్రియను పూర్తి చేసేందుకు ఎలాంటి తుది గడువు లేదని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. చమురు సంస్థలు లేదా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి తుది గడువు విధించలేదన్నారు. ఎల్పీజీ ఏజెన్సీలలోనే ఈకేవైసీని పూర్తి చేయాలనే కచ్చితమైన నిబంధన ఏదీ లేదన్నారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఏం జరుగుతోంది..?

**(మొదటి పేజి తరువాయి)**

ప్రభుత్వ పాఠశాలలలో నిర్లక్ష్యం కళ్ళకు కట్టినట్లు దర్శించుకోవాలంటే, ఎవరికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆకస్మిక తనిఖీలు చేస్తే తప్ప దర్శన భాగ్యం దక్కదు. పాఠశాలల్లో పరిశుభ్రత లోపించింది, అభివృద్ధి పనులు ఆలస్యం అవుతున్నాయి. నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. మధ్యాహ్న భోజనం నాణ్యత లేకుండా తయారు చేస్తున్నారు. దిక్కుతోచని నిస్సహాయ స్థితిలో విద్యార్థులు భోజనం పడవేసి ఆకలి కడుపుతో చదువుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయుల దృష్టికి సమాచారం తీసుకెళ్లిన విద్యార్థులపై వంట తయారు చేసేవారు గుర్రు మనడంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. టీచర్లకు చెప్పుకున్నప్పుడు వాళ్ళ ముందే విద్యార్థులపై వంట తయారీ వాళ్లు కోపగ్రహితులు కావడంతో ఉపాధ్యాయుల పై నమ్మకం కోల్పోయిన విద్యార్థులు ఇళ్లల్లో తమ తల్లిదండ్రులకు విలపిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో చదివించడానికి స్తోమత లేని తల్లిదండ్రులు పాఠశాలలో జరుగుతున్న ప్రమాణాలు తమ తలరతగా భావించుకోవడం అలవాటు చేసుకోవాలని పిల్లలకు హితబోధ చేస్తున్నారు. దీంతో పాఠశాలలో జరుగుతున్న దారుణమైన పరిస్థితులు ఎవ్వరికీ తెలియకుండా పోతున్నాయని చెప్పవచ్చు. వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి పాఠశాలలు పరిశీలించడానికి వస్తే, ముందస్తుగా ఎంఈఓ అధికారికి సమాచారం ఇచ్చి బయలుదేరుతారు. సమాచారం తెలుసుకున్న ఎంఈఓ వర్ధన్నపేట రంగయ్య ఫలానా పాఠశాలకు డిఇఓ పాఠశాల పరిశీలించడానికి వస్తున్నారని సమాచారం చేరవేస్తారు. కలెక్టర్ వచ్చినా ఇంతే పరిస్థితి. ముందస్తు సమాచారం ఇవ్వడంతో అప్రమత్తమైన పాఠశాల నిర్వాహకులు నాణ్యమైన పనులు చేపట్టి, పాఠశాలకు వచ్చిన అధికారులు మెచ్చుకోదగ్గ విధంగా నడుచుకుంటారు. దీంతో పాఠశాలల్లో పరిస్థితులు రోజురోజుకు కింద స్థాయికి చేరుతున్నాయి. ప్రతి సంవత్సరం క్రమక్రమంగా విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వస్తోంది. మధ్యతరగతి కుటుంబాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలు పరిశుభ్రమైన వాతావరణంలో చదువుకోవాలని తమ స్థాయికి తగ్గ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులను చేర్పిస్తున్నారు. ప్రతి నల ప్రభుత్వం పంపిస్తున్న నెలసరి వేతనాలు క్రమం తప్పకుండా వస్తున్నప్పుడు, విద్యార్థుల సంఖ్య తగ్గితే మాకేంటి, నాణ్యమైన చదువు చెప్పకుంటే మాకేంటి అన్న చందంగా నిర్వాహకులు తయారయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకు నిదర్శనంగా పాఠశాల నిర్వాహకులలోని ఏ ఒక్కరి పిల్లలు ఆ పాఠశాలలో చదువుకోవడం లేదు. అలాంటప్పుడు పాఠశాల పరిశుభ్రత, నాణ్యమైన భోజనం, నాణ్యమైన విద్య, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు ఇలాంటి వాటిపై ఎందుకు పట్టింపు చేస్తారన్న విషయం చర్చగా సాగుతోంది. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రభుత్వ పాఠశాలలలో అమ్మ ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దాలని అభివృద్ధి పనులకు శంఖం పూరించారు. చేస్తున్న పనులలో ఏమాత్రం నాణ్యత ఉందన్న విషయంపై జిల్లా ఉన్నతాధికారులకు ఎలా తెలుస్తుంది. మండల స్థాయి అధికారి ఎలాంటి రికార్డులు తయారుచేసి నివేదిక సమర్పిస్తారో ఆ రూపంగానే నిధులు విడుదల చేయడం తప్ప చేసేదేమీ లేనప్పుడు నాణ్యత ప్రమాణాలపై చర్చించడం శూన్యం.

### తిలా పాపం తలా పిడికెడు

మధ్యతరగతి జీవితాల్లో భారంగా మారిన అవసరాలు విద్య, వైద్యం, నివాసం ఇలాంటి అత్యవసరాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నమ్మిన ప్రజలు ఎదురుచూస్తూ ఉంటారు. విద్యార్థుల ఆరోగ్యం, నాణ్యమైన చదువు, నివసించడానికి గూడు సరి చేసుకోవడానికి అనేక కష్టాలు అనుభవించే జీవితాలకు చివరికి నిరాశ ఎదురవుతుందడానికి అతిశక్తి లేదు. సామాన్యుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వ బడులు అందుబాటులో ఉన్నప్పటికీ, కొంతమంది నిర్లక్ష్యం వల్ల ఆశలు కాస్త నిరాశలుగా మారుతున్నాయి. చదువు చెప్పే ఉపాధ్యాయులు సరైన క్లాసులు తీసుకోకుండా, వంట తయారీ వాళు ,, నాణ్యమైన భోజనం పెట్టకుండా, పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రత లోపించి, బురదలోనే విద్యార్థులు నడుచుకుంటూ తరగతి గదులకు వెళ్లాల్సిన పరిస్థితి వరంగల్ జిల్లాలోని అనేక పాఠశాలలో చోటుచేసుకుంది. ఇలాంటి దుర్భరమైన పరిస్థితులు చోటు చేసుకోవడానికి తిలాపాపం తలాపిడికెడు అన్న చందంగా పాఠశాలలు అందరి నిర్లక్ష్యం భాగస్వామ్యంగా మారింది.

### ఉన్నతాధికారులు ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

వరంగల్ జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ అధికారి డిఇఓ, మండల స్థాయి అధికారి ఎంఈఓ ఉన్నతాధికారులంతా ప్రభుత్వ పాఠశాలలో పై ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షణ చేయాలి. పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతిఘటించేందుకు సంసిద్ధమై అధికార యంత్రం పనిచేసినప్పుడే పాఠశాలలు అభివృద్ధి చెందుతాయన్న విషయంపై చర్చ జరుగుతోంది. ఇప్పటికైనా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిర్లక్ష్యపు విధులు నిర్వర్తిస్తున్న నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుని అధికారుల పనితీరు ఇది అని నిరూపించుకునే విధంగా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్నారు

**హైదరాబాద్ జులై 9,(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి మరీ కాంగ్రెస్ కండువాలు కప్పుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పార్టీ ఫిరాయింపులపై మాజీ మంత్రి హరీశ్ రావు, ఎంపీలు సురేశ్ రెడ్డి, దీవకొండ దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్రతో కలిసి కేటీఆర్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయింపులకు శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ అన్నారు. ఫిరాయింపుల నిరోధక చట్టం మరింత కఠినతరం చేస్తామన్న కాంగ్రెస్ దానిని గాలికి వదిలేసి ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని విమర్శించారు.

ఆయారాం... గయారాం సంస్కృతికి శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. 2014 కంటే ముందు ఉమ్మడి ఏపీలో పలుమార్లు ఫిరాయింపులను ప్రోత్సహించిందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ రెండూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని తాము పార్లమెంటులో ప్రస్తావిస్తామన్నారు. బీజేపీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తోందని ఆరోపిస్తోన్న రాహుల్ గాంధీ తెలంగాణలో మాత్రం తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే దానం నాగేందర్ ఏకంగా లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడమే అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఆటోమేటిక్‌గా అనర్హత వేటు వేసేలా పదో షెడ్యూల్‌కు సవరణలు చేస్తామని కాంగ్రెస్ న్యాయ పత్రలో హామీ ఇచ్చి తెలంగాణలో ఫిరాయింపుల ప్రోత్సహిస్తోందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని నెరవేర్చలేదన్నారు. 2 లక్షల ఉద్యోగాలు, రుణమాఫీ హామీలు కూడా నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను మర్చిపోయి ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలను చేర్చుకుందని ఎద్దేవా చేశారు.పార్టీ ఫిరాయింపులపై అవసరమైతే రాష్ట్రపతిని, లోక్ సభ స్పీకర్‌ను కలుస్తామన్నారు. సుప్రీంకోర్టులో కేసు వేస్తామన్నారు. రాజ్యాంగ రక్షకుడిగా రాహుల్ గాంధీ ఆస్కార్ అవార్డు స్థాయిలో నటిస్తున్నారని... ఆచరణలో రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఒక్కో బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కొనడానికి ఎంత ఖర్చు పెడుతున్నారని అంటూ మండిపడ్డారు.

# పాలుమూరుకు మహర్దశ


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మహబూబ్ నగర్ కలెక్టరేట్ ఆలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.అనంతరం, జిల్లా అభివృద్ధిపై కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యంపై సమీక్షించనున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, చిన్నారెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉమ్మడి జిల్లాకు చెందిన ఐదుగురు కలెక్టర్లు, ఇతర అధికారులు సీఎం సమీక్షలో పాల్గొన్నారు.అనంతరం, జిల్లా అభివృద్ధిపై కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యంపై సమీక్షించనున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, చిన్నారెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉమ్మడి జిల్లాకు చెందిన ఐదుగురు కలెక్టర్లు, ఇతర అధికారులు సీఎం సమీక్షలో పాల్గొన్నారు.ဝ

# ఏడు నెలలయ్యాయి హామీల అమలేదీ ?

**హైదరాబాద్ జులై 9,(జర్నలిస్ట్ వార్త):** అధికారంలోకి వచ్చాక మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని, ఈ లెక్కన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి మహిళకు రూ.20 వేలు బాకీ పడ్డారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేని ఎన్నో హామీలు ఇచ్చిందని విమర్శించారు. వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఎప్పటి నుంచి ఇస్తారో చెప్పాలని నిలదీశారు.కల్యాణలక్ష్మి కింద రూ.1 లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని కూడా చెప్పారని... కానీ ఇంతవరకు ఇచ్చింది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి... బస్సులను తగ్గించారని ఆరోపించారు. తెలంగాణలో మహిళలకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని... అందుకే వారి తరఫున ప్రశ్నించే బాధ్యతను తాము తీసుకున్నామన్నారు. హామీల అమలు కోసం ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెస్తామని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను పక్కన పెట్టేసిందని విమర్శించారు.తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ విధించి... రాహుల్ గాంధీ పర్యటనల కోసం ఆ పన్నులు ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలన్నారు. అసలు పథకాల పేరుతో తెస్తోన్న అప్పులను ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. మహిళలపై ముఖ్యమంత్రికి ఏమాత్రం గౌరవం ఉన్నా బెల్ట్ దుకాణాలు మూసేయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం ఏర్పడి పదేళ్లైనా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని గుర్తు చేశారు. దీంతో మహిళలు గ్యాస్ కనెక్షన్లు తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టమేమిటని ప్రశ్నించారు. తెల్ల రేషన్ కార్డు వున్న ప్రతి ఒక్కరికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే బియ్యం ఇస్తోందన్నారు.

# జేఎన్టీయూలో చట్నీలో ఎలుక ఘటన...

## మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర ఆగ్రహం



**సంగారెడ్డి జులై 9,(జర్నలిస్ట్ వార్త):** జిల్లాలోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీ హాస్టల్‌లో చట్నీలో ఎలుక రావడంపై మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని చౌటకూరు మండలం సుల్తాన్‌పూర్‌లో ఈ కాలేజీ ఉంది. ఈ ఘటనకు సంబంధించి తక్షణమే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సంగారెడ్డి అదనపు కలెక్టర్, ఆర్డీవో, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు హాస్టళు ,, క్యాంటీన్లలో తనిఖీలు చేయాలన్నారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆహార పదార్థాలను తయారు చేసే నిర్వాహకులు ఎఫ్ఎస్ఎస్ఏఐ (%ఖీూఆూ×%) లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన ఆహారం ఉండేలా... ఫుడ్ సేఫ్టీ అధికారులు నిత్యం హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, క్యాంటీన్లు, ఆహార పదార్థాలు తయారు చేసే నిర్వాహకులపై నిఘా ఉంచాలని ఆదేశించారు.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మాధురి జేఎన్టీయూ క్యాంపస్‌లోని వంట గదిని పరిశీలించారు. వంటగది అపరిశుభ్రంగా కనిపించడంతో ప్రిన్సిపల్, సిబ్బంది, కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మెస్ కాంట్రాక్టర్‌ను మార్చాలని ఆదేశించారు. విద్యార్థులను కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని వడ్డించాలని సూచించారు.

# నిర్లక్ష్యపు నీడలో విద్యావ్యవస్థ

- విద్యాసంస్థల్లో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి
- పాఠశాలలు పర్యవేక్షించే సందర్భాలు లేకపోయాయి
- సోషల్ మీడియాలో వైరల్ గా మారిన ప్రచారం
- స్పందించి పాఠశాల బోర్డును తొలగించిన ఎంఈఓ
- అధికారుల పనితీరు ఇలా తయారయింది




**వర్ధన్నపేట, జులై 9,(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ అరబిందో పాఠశాల పై మంగళవారం సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. పాఠశాల పేరుకు మాత్రం శ్రీ అరబిందో, నిర్వహణ మొత్తం శ్రీ చైతన్య పాఠశాలగా ప్రచారం చేస్తున్నారన్న విషయం పట్టణ కేంద్రంలో చర్చనీయాంశమైంది. దీంతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వర్ధన్నపేట ఎంఈఓ రంగయ్య సంఘటన స్థలానికి చేరుకొని శ్రీ చైతన్య పాఠశాల పేరుతో ఏర్పాటుచేసిన బోర్డును తొలగించారు. ఇలా సోషల్ మీడియా ద్వారా బాధ్యత కలిగిన పౌరులు సమాచారం చేరవేస్తూ చర్చించడంతో అధికారులు మేలుకుంటున్నట్లు వ్యవహరించడం పట్ల పలు రకాల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పాఠశాలల వారీగా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ చేయడంతో పాటు ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ పాఠశాలలో నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయాల్సిన అధికారులు సోషల్ మీడియాలో ప్రచారం జరిగితే తప్ప కదలని పరిస్థితి ఎదురైంది.

## ఎంఈఓ రంగయ్య వివరణ

శ్రీ చైతన్య పాఠశాల ప్రచారంపై సోషల్ మీడియా ఆధారంగా పాఠశాలను సందర్శించిన ఎంఈఓ ను వివరణ కోరగా ఆ పాఠశాలపై మూడుసార్లు షోకాజు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, పాఠశాల వాహనాలకు పాఠశాల పేరును ముద్రించకపోవడం, పేరు కానీ పేరుతో పాఠశాలను కొనసాగిస్తూ ప్రచారం చేస్తున్నారని షోకాజు నోటీసులు అందించడం జరిగిందని వివరించారు. ప్రభుత్వ ఆదేశాలను అతిక్రమించి ఎవరు ప్రవర్తించిన చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఖాయమని హెచ్చరించారు.

## ప్రచారం జరిగితే తప్ప అధికారులు కదలరా..?

నిరంతరం సమస్యల పట్ల దినపత్రికల్లో, సోషల్ మీడియాలో ఏదైనా కథనాలు ప్రచారంలోకి వచ్చినప్పుడు మాత్రమే అధికారులు సంఘటన స్థలాన్ని చేరుకుని పరిశీలించడం విడ్డూరంగా ఉందని స్థానికులు విమర్శ చేస్తున్నారు. పత్రికల్లో వచ్చిన సందర్భంగా పర్యవేక్షించడానికి వెళ్లకపోతే ఆయా పాఠశాల నిర్వహకులకు సంబంధిత అధికారులకు ఉన్న దోస్తీ ప్రజలు అనుమానిస్తారేమో అన్న అనుమానంతో మాత్రమే తనిఖీలు చేస్తున్నారని పట్టణ ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# భద్రకాళి ఆలయంలో శాకంబరి నవరాత్రి మహోత్సవాలు



వరంగల్, జులై 9,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్రి మహోత్సవములు 4వ, రోజుకు చేరుకున్నాయి. మంగళవారం అమ్మవారికి సుప్రభాత సేవతో ప్రారంభమై నిత్యాహ్నికం, క్షీరాన్న నివేదన నీరాజన మంత్ర పుష్పములతో ముగిసింది. ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు శాకంభరీ ఉత్సవ నిర్వహణలోని 4వ, రోజు కార్యక్రమంలో భాగంగా అమ్మవారి దశ మహా విద్యలలోని కాశీ క్రమాన్ని అనుసరించి, షోడశీ క్రమాన్ని అనుసరించి ఉదయం కురుకుల్లాగా సాయంకాలం భేరుండా గాను అమ్మ వారిని అలంకరించి నవరాత్రి విశేష పూజలు నిర్వహించారు. కురుకుల్లా మాత కాటుకలాంటి నల్లని చీకటి వర్ణముతో నుండి సముద్రము నందు మణిమయమైన నౌకాయానము అతి శీఘ్రముగా జరుపుచూ ప్రారబ్ధవశమున సంసార సాగరము నందు కొట్టుమిట్టాడుతున్న జీవులను తన నౌకయందు ఎక్కించుకొని దరిచేర్చును. భేరుండా మాత భక్తుల పాపములను క్షమింపజేయునని ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు తెలిపారు.

# కార్యదర్శిని సన్మానించిన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్



పర్వతగిరి, జులై 9,(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలం నారాయణపురం గ్రామంలో మంగళవారం నూతన కార్యదర్శి సుమలత బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నారాయణపురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కందికట్ల అశోక్ వారిని శాలువాతో సన్మానించి స్వాగతించారు. గత కొంతకాలంగా రోళ్ళకల్ కార్యదర్శి చిరంజీవి ఇప్పటివరకు ఇన్చార్జి బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యదర్శి సుమలతకు స్వాగతం పలికారు. వారి వెంట రోళ్ళకల్ గ్రామ పార్టీ అధ్యక్షులు మగ్గ, కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి కందికట్ల భాస్కర్, సుధాకర్, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# గురుకుల పాఠశాల, కళాశాలలను సందర్శించిన కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ:
వేలేరు మండలంలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల, కళాశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. పాఠశాలలు అభివృద్ధి చేయాలని చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను, నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలలకు సంబంధించిన వంటగది, తరగతి గదులను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. పాఠశాల, కళాశాలకు సంబంధించిన వివరాలను ప్రిన్సిపల్ డాక్టర్ రౌతు అజయ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల, కళాశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టే పనులు నాణ్యతగా ఉండాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ విద్యార్థులకు, అధ్యాపకులకు సూచించారు. అనంతరం వేలేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వైద్యులు, సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం ధర్మసాగర్ మండలం ఎల్కుర్తి గ్రామంలోని మహిళా శక్తి కుట్టు శిక్షణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. కుట్టు శిక్షణ కేంద్రం గురించి వివరాలను మహిళా సంఘం సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంట డిఆర్డిఓ నాగ పద్మజ, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఇంచార్జ్ డీఈవో చలపతి రావు, స్థానిక తహసీల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు సిద్ధపడ్డ కుటుంబ సభ్యులు

## - డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్



దేవరుప్పుల, **జులై 9,(జర్నలిస్ట్ వార్త):** పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలానికి చెందిన ఓ కుటుంబ సభ్యులు మంగళవారం ఆత్మహత్య సిద్ధపడ్డ సంఘటన చోటు చేసుకుంది. గత కొద్ది రోజుల నుంచి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో నివాసం ఉంటున్న లబ్ధిదారులను ఖాళీ చేయాలని అధికారులు వేదిస్తున్నట్లు సమాచారం. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి కుటుంబ సభ్యులతో సహా నిరసనకు దిగారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ట్యాంక్ పైకి ఎక్కిన వారంతా కిందకు దిగితే, వారికున్న సమస్య పరిష్కరిస్తామని అధికారులు చెప్పినప్పటికీ వారు నిరసన విరమించుకోలేదు. ఎమ్మెల్యే వచ్చి డబుల్ బెడ్ రూమ్ ఖాళీ చేయాల్సిన అవసరం లేదని చెబుతూ, వారికి ఇళ్లు కేటాయిస్తామని హామీ ఇస్తే తప్ప కిందకు దిగే ప్రసక్తే లేదని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ నేతల సహకారం తీసుకుంటాను!: బండి సంజయ్



కరీంనగర్ **జులై 9,(జర్నలిస్ట్ వార్త):** నియోజకవర్గ అభివృద్ధి తానొక్కడినే చేస్తానని చెప్పడం లేదని... కాంగ్రెస్ నేతలు, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్, తన లోక్ సభ నియోజకవర్గంలోని అందరు ఎమ్మెల్యేల సహకారంతో ముందుకు సాగుతానని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఎన్నికలు పూర్తయ్యాయని... రాజకీయ విమర్శలు చేసుకునే సమయం అయిపోయిందన్నారు. వేములవాడ నియోజకవర్గంలో తనను గెలిపించినందుకు ఆయన కృతజ్ఞత సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అందరి సహకారంతోనే అభివృద్ధి పనులు సాధ్యమవుతాయన్నారు.
తాను కేవలం పేరు కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. ఇప్పుడు రాజకీయాలు చేయవద్దని... రాష్ట్రమైనా, కేంద్రమైనా ఇప్పుడు అభివృద్ధి గురించి మాత్రమే ఆలోచించాలని సూచించారు. ఏ పదవి వచ్చినా తనకు గర్వం, అహంకారం ఉండవన్నారు. తనకు వచ్చిన పదవిని ఒక గొప్ప బాధ్యతగా తాను భావిస్తానన్నారు. కొండగట్టును, వేములవాడను కచ్చితంగా అభివృద్ధి చేస్తానన్నారు. కొండగట్టు అంజన్న, వేములవాడ రాజన్న... వీరు కోరిన కోర్కెలు తీర్చే దేవుళ్లని... పక్క రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడకు వస్తారని పేర్కొన్నారు. ఆలయం అభివృద్ధికి కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు. తాను ఎప్పుడూ పేరు కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. ఇతర పార్టీల సహకారం కూడా తీసుకుంటానని.. కానీ తానొక్కడినే చేస్తానని ఎప్పుడూ చెప్పడం లేదన్నారు.
మనం చేసిన పనిని ప్రజలు గుర్తించాలని మంత్రి అన్నారు. తాను ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని వచ్చిన వ్యక్తినన్నారు. అన్ని పార్టీల నాయకులకు ఓ విజ్ఞప్తి చేస్తున్నానని... అందరం కలిసి ఉందామని, కలిసే ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారం కోసమో... ఎన్నికల్లో గెలవడం కోసమో... అధినాయకత్వం మన్నన పొందేందుకో... మనం పని చేయకూడదన్నారు. మనల్ని గెలిపించిన ప్రజలకు మనం సేవ చేయాలన్నారు.

# 2026 నాటికి భోగాపురం ఎయిర్ పోర్ట్

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**అమరావతి జులై 9,(జర్నలిస్ట్ వార్త):** 2026 నాటికి భోగాపురం ఎయిర్ పోర్టును అందుబాటులోకి తెస్తామని చెప్పారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. నేడు విజయనగరం జిల్లాలోని భోగాపురం ఎయిర్ పోర్టు ప్రాంతాన్ని పరిశీలించారు. ఎల్లుండి సీఎం చంద్రబాబు భోగాపురం విమానాశ్రయ పనుల పరిశీలనకు వస్తున్నారు. సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను కూడా ఆయన పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ%ౌ% ఉత్తరాంధ్ర ప్రాంతానికి భోగాపురం ఎయిర్ పోర్టు గుండెకాయ వంటిదని అభివర్ణించారు. నిర్ణీత సమయంలోనే భోగాపురం విమానాశ్రయం పూర్తి చేస్తామని చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్టుపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించారని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానాశ్రయ పనులపై సీఎం చంద్రబాబు సూచనలు కూడా తీసుకుంటామని అన్నారు. కేంద్రం నుంచి ఎలాంటి అనుమతులు కావాలన్నా వెంటనే వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం విమానాశ్రయ పనులను ఆలస్యం చేసిందని ఆరోపించారు. డిసెంబరు నాటికి టెర్మినల్ భవనం పూర్తి చేస్తామని చెప్పారు. చిన్న చిన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని తెలిపారు.విమానాశ్రయం పూర్తయితే దాదాపు 6 లక్షల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల వారే కాకుండా ఒడిశా వాసులకు కూడా భోగాపురం ఎయిర్ పోర్టు ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. దీన్ని సరిగ్గా సద్వినియోగం చేసుకోగలిగితే, భవిష్యత్తులో ఉత్తరాంధ్రకు ఎన్నో కంపెనీలు వస్తాయని తెలిపారు. గత ప్రభుత్వం ప్రాజెక్టులు పూర్తి చేయలేక, గడువులు పెంచుకుంటూ పోయిందని, కానీ తాము అధికారంలోకి వచ్చాక మొట్టమొదటి నెలలోనే ప్రాజెక్టును సందర్శించి, గడువు తేదీ చెబుతున్నామని, ఈ విషయాన్ని తాము ఓ బాధ్యతగా తీసుకుంటున్నామని వివరించారు.

# ఏపీలో కొనసాగుతున్న ఐఏఎస్ అధికారుల బదిలీలు

**అమరావతి జులై 9,(జర్నలిస్ట్ వార్త):** ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక, ఇప్పటికే పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను బదిలీ చేశారు. తాజాగా మరికొందరు ఐఏఎస్ అధికారులకు స్థానచలనం కలిగింది. విశాఖ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ వర్మను ఏపీ టౌన్ షిప్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గా బదిలీ చేశారు. ఇప్పటివరకు ఈ పదవిలో ఉన్న సీహెచ్. శ్రీధర్ ను విశాఖ మున్సిపల్ కమిషనర్ గా నియమించారు. ఇక, జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం (అర్బన్) స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న బి.సుబ్బారావును బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ గానూ, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ గానూ నియమించారు. ఈ మేరకు రాష్ట్ర సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఏపీ అసెంబ్లీ సెక్రటరీ జనరల్ రామాచార్యులు రాజీనామా




**అమరావతి జులై 9,(జర్నలిస్ట్ వార్త):** వైసీపీకి అనుకూల అధికారిగా ముద్రపడిన ఏపీ అసెంబ్లీ సెక్రటరీ జనరల్ రామాచార్యులు తన పదవికి రాజీనామా చేశారు. అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడికి తన రాజీనామా లేఖను పంపారు. శాసనసభ నిర్వహణలో రామాచార్యుల వైఖరిపై అభియోగాలు ఉన్నాయి. ఇటీవల ఏపీ అసెంబ్లీ స్పీకర్ గా అయ్యన్నపాత్రుడు బాధ్యతలు స్వీకరించే సమయంలో... అసెంబ్లీ ప్రసారాలపై పలు టీవీ చానళ్లపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసే ఫైలు సిద్ధం చేయడంలోనూ రామాచార్యులు వ్యవహరించిన తీరు చర్చనీయాంశం అయింది. అయ్యన్న స్పీకర్ హోదాలో తొలి సంతకం చేసే ఫైలు విషయంలో రామాచార్యులు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించారని, ఆ మూడు చానళ్లపై నిషేధం ఎత్తివేత అంశాన్ని పక్కదారి పట్టించే యత్నం చేశారని ఆరోపణలు వచ్చాయి.

# పేదరికం నిర్మూలన.. సంపద సృష్టి ఇదే ఈ ఏడాది బ్యాంకర్ల టార్గెట్

## బ్యాంకర్ల సమావేశం సమావేశంలో చంద్రబాబు



**అమరావతి జులై 9,(జర్నలిస్ట్ వార్త):** రుణ సాయంలో రైతులకే అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు బ్యాంకర్లను కోరారు. సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో మంగళవారం 227వ ఎస్ ఎల్ బీ సీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి రుణ ప్రణాళికను రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం విడుదల చేసింది. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖామంత్రి కె.అచ్చెంనాయుడు, యూనియన్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ రుద్ర ఎస్ ఎల్ బీ సీ కన్వీనర్ సీవీస్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకర్లు విడుదల చేసిన రుణ ప్రణాళిక వివరాలు ఇలా ఉన్నాయి. ప్రధానంగా రైతులు, కౌలు రైతులకు రుణ సాయం, ఉత్పత్తి పెరుగుదల, పేదరికం నిర్మూలన, ఉపాధి అవకాశాల కల్పన, సంపదసృష్టి అంశాలపై బ్యాంకర్లతో సీఎం, మంత్రులు చర్చించారు.

2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.5,40,000 కోట్లతో రుణ ప్రణాళిక విడుదలను విడుదల చేశారు. ఇందులో రూ.3,75,000 కోట్లు ప్రాధాన్య రంగాలకు, రూ.1,65,000 కోట్లు ఇతర రంగాలకు కేటాయించారు. వ్యవసాయ రంగానికి రూ.2,64,000 కోట్లు రుణాలు లక్ష్యం కాగ, గతం కంటే 14 శాతం అధికంగా రుణాలు ఇవ్వాలని ఈ ప్రణాళికలో పేర్కొన్నారు. . డెయిరీ , ఫౌల్ట్రీ, ఫిషరీస్, వ్యవసాయ యాంత్రీకరణకు, వ్యవసాయం రంగంలో మౌళిక సదుపాయాలకు రూ.32,600 కోట్లతో రుణ ప్రణాళికను సిద్ధం చేశారు.

2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రాధాన్యతా రంగానికి రూ.3,23,000 కోట్లు పెట్టుకోగా%ౌ%ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.3,75,000 కోట్లు రుణ లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంతో పోల్చితే 16 శాతం అధికంగా రుణాల లక్ష్యం నిర్ణయించారు. వ్యవసాయ రంగానికి గత ఏడాది రూ.2,31,000 కోట్లు రుణ లక్ష్యం కాగా అందులో 90 శాతం అనగా రూ.2,08,136 కోట్ల రుణాలు మంజూరు చేశారు. ఉద్యోగ, ఉపాధి కల్పనకు దోహద పడే ఎంఎస్ ఎంఈ రంగానికి 2023-24 ఏడాదిలో రూ.69,000 కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా, ఈ ఏడాది ఏకంగా రూ.87,000 కోట్లు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకున్నారు. అంటే 26 శాతం అధికంగా రుణాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. గృహ నిర్మాణానికి రూ.11500 కోట్లు రుణాలు ఇవ్వాలని, సాంప్రదాయేతర ఇంధన సెక్టార్ కు రూ. 8000 కోట్లు రుణ ప్రణాళికను సిద్ధం చేశారు.

మరీ ముఖ్యం అయిదు ప్రధాన అంశాల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, బ్యాంకర్లతో సబ్ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. వ్యవసాయంలో సాగు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, ఖర్చులు తగ్గించడం, కౌలు రైతులకు సులభంగా రుణాలు అందించడం, మెరుగైన పంటల బీమాను అందుబాటులోకి తీసుకు రావాలని నిర్ణయం తీసుకుంది. ఇక రెండవ అంశం పేదరిక నిర్మూలనకు అవసరమైన ప్రాజెక్టులు, ప్రణాళిక చేపట్టడం, మూడవ అంశంలో .డిజిటల్ లావాదేవీల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపడంపై చర్చించారు. నాలుగో అంశంగా స్కిల్ డవల్మెంట్ కు చర్యలు తీసుకోవడం, అయిదవ అంశంగా .సంపద సృష్టించే, జిఎస్ డిపి పెంచే రంగాలకు తగు ప్రోత్సాహం ఇవ్వాలని మంత్రులు, బ్యాంకర్లు, ఆయా రంగాల నిపుణులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

# శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల జులై 9,(జర్నలిస్ట్ వార్త):** తిరుమల శ్రీవారి ఆలయంలో జూలై 16వ తేదీన సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయం వెలుపల టీటీడీ ఈవో జె శ్యామలరావు మీడియాతో మాట్లాడుతూ, సంవత్సరంలో నాలుగుసార్లు అనగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగా కడుగుతారని చెప్పారు.





కాగా, స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచి, శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం ప్రారంభించారు. ఈ సందర్భంగా అష్టదళపాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో జేఈఓ వీరబ్రహ్మం, సివి అండ్ ఎస్వో నరసింహ కిషోర్, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాపై కీలక నిర్ణయం దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు!

## రైతులు, రైతు సంఘాల అభిప్రాయాలను తెలుసుకోనున్న ప్రభుత్వం
## ఉమ్మడి జిల్లాల్లో వరుసగా వర్క్ షాప్‌లు
## ఖమ్మంలో ప్రారంభమై, 23న రంగారెడ్డిలో ముగియనున్న వర్క్ షాప్ లు

**జులై 9,(జర్నలిస్ట్ వార్త):** రైతు భరోసాపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. 5 ఎకరాలకు ఇవ్వాలా? లేక 10 ఎకరాలకు ఈ స్కీంను వర్తింప చేయాలా? అనే ఆంశంపై క్షేత్రస్థాయిలో రైతులు, రైతు సంఘాల అభిప్రాయాలను ప్రభుత్వం తెలుసుకోనుంది. ఇందుకోసం రేపటి నుంచి ఉమ్మడి జిల్లాల్లో వరుసగా వర్క్ షాప్‌లు నిర్వహించనుంది.రైతులతో సమావేశమై వారిచ్చే సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకుంటారు. 10న ఖమ్మం, 11న ఆదిలాబాద్, 12న మహబూబ్‌నగర్, 15న వరంగల్, 16న మెదక్, 18న నిజామాబాద్, 19న కరీంనగర్, 22న నల్గొండ, 23న రంగారెడ్డి జిల్లాల్లో ప్రభుత్వం వర్క్ షాప్‌లు నిర్వహించనుంది. ఈ సమావేశాలకు రైతులు, మేధావులు, రైతు సంఘాలను సమీకరించాలని కలెక్టర్లకు ఆదేశాలు అందాయి. రైతులు, రైతు సంఘాల నుంచి సేకరించిన అభిప్రాయాలను కలెక్టర్లు నివేదిక రూపంలో పంపించాలని ప్రభుత్వం ఆదేశించింది. రైతు భరోసాపై మంత్రి వర్గ ఉపసంఘాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఉపసంఘం చైర్మన్‌గా ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ,సభ్యులుగా మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. ఆయా జిల్లాల్లో అభిప్రాయ సేకరణలో జిల్లా మంత్రులతో పాటు, ఇంఛార్జ్ మంత్రులు కూడా పాల్గొననున్నారు.



# దుర్గమ్మ సేవలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి,మంత్రి శ్రీధర్

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అమాత్యులు
## ఘన స్వాగతం పలికిన దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు



**విజయవాడ జులై 9,(జర్నలిస్ట్ వార్త):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే రెండో అతిపెద్ద దేవాలయమైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కొలువైయున్న కనకదుర్గమ్మ వారిని తెలంగాణ రాష్ట్ర మంత్రులు దర్శించుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడలో ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు లు మంగళవారం విచ్చేయగా దేవాదాయశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, కమిషనర్ ఎస్ సత్యనారాయణ ఆలయ కార్యనిర్వహణ అధికారి కేఎస్ రామారావు లు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులకు ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. మంత్రులు బట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు లకు కమిషనర్ అమ్మవారి శేష వస్త్రం, చిత్రపటం ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయాలు వైదిక కమిటీ సభ్యుడు శంకర సాండిల్య ఇతర ఆలయ అధికారులు ఉన్నారు.దర్శనానంతరం భట్టి మీడియాతో మాట్లాడుతూ, ఎన్నో ఆశలు ఆకాంక్షలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వ పాలనలో సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నానని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీపడి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సమగ్ర అభివృద్ధి చేయడానికి అమ్మవారు ఆశీర్వదించాలని ప్రార్థించనట్లు చెప్పారు. ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలందరూ సుఖసంతోషాలతో చల్లగా ఉండే విధంగా అమ్మవారి దీవించాలని కోరానని వెల్లడించారు.. తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో విలసిల్లాలని కనుకదుర్గ అమ్మవారిని వేడుకున్నానని చెప్పారు.

## కల్కి.. అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తుందా?


ఏడేళ్ల కిందట ఇండియన్ బాక్సాఫీస్‌లోనే కాక.. ప్రపంచవ్యాప్తంగా 'బాహుబలి: ది కంక్లూజన్' అనే సినిమా రేపిన సంచలనం అంతా ఇంతా కాదు. సుదీర్ఘ చరిత్ర ఉన్న ఇండియన్ సినిమాలో అలాంటి బాక్సాఫీస్ ప్రభంజనం ఇంతకుముందెన్నడూ చూడలేదు.ఆ తర్వాత కూడా అలాంటి యుఫోరియాను ఇంకే సినిమా కూడా రిపీట్ చేయలేకపోయింది.ఏడేళ్లు గడుస్తున్నా 'బాహుబలి' పేరిట కొన్ని రికార్డులు అలాగే నిలిచి ఉన్నాయి. అందులో యుఎస్ఏలో సాధించిన 20 మిలియన్ డాలర్ల రికార్డు ఒకటి. తెలుగు సినిమాలే కాక.. హిందీ చిత్రాలు కూడా ఏవీ ఈ రికార్డును టచ్ చేయలేకపోయాయి. బాహుబలి తర్వాత రాజమౌళి తీసిన 'ఆర్ఆర్ఆర్' సైతం ఆ రికార్డుకు దరిదాపుల్లోకి వెళ్లలేకపోయింది. 20 మిలియన్ సంగతి అలా ఉంచితే 15 మిలియన్ డాలర్ల మార్కును కూడా ఏ ఇండియన్ సినిమా అందుకోలేకపోయింది. ఐతే ప్రభాస్ సైతం 'బాహుబలి' రికార్డులకు ఇప్పటిదాకా చేరువగా కూడా వెళ్లలేకపోయాడు. కానీ 'కల్కి' సినిమా మాత్రం యుఎస్‌లో ప్రభంజనం సృష్టిస్తోంది. కొంచెం డివైడ్ టాక్ వచ్చినప్పటికీ అక్కడి ప్రేక్షకులకు ఈ సినిమా బాగా నచ్చేస్తోంది. ప్రిమియర్స్ నుంచే అద్భుతమైన స్పందన తెచ్చుకున్న ఈ చిత్రం తొలి రోజే 5.6 మిలియన్ డాలర్లు కొల్లగొట్టడం విశేషం. ఆ తర్వాత కూడా దూకుడు కొనసాగించిన 'కల్కి'.. ఇప్పుడు ఏకంగా 15 మిలియన్ డాలర్ల క్లబ్బులోకి అడుగు పెట్టేసింది. అంటే భారతీయ కరెన్సీలో వసూళ్లు దాదాపు రూ.120 కోట్లన్నమాట. ఓ తెలుగు సినిమా యుఎస్‌లో ఈ స్థాయిలో వసూళ్లు రాబట్టడం అంటే అసామాన్యమైన విషయం. రెండో వీకెండ్లోనూ మంచి వసూళ్లు రాబడుతున్న ఈ చిత్రం.. 'బాహుబలి-2' రికార్డుకు చేరువగా వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే వారం రానున్న 'ఇండియన్-2'కు టాక్ కొంచెం అటు ఇటుగా వస్తే మాత్రం 'కల్కి' అసాధ్యాన్ని సుసాధ్యం చేయబోతున్నట్లే.




## పవర్‌ఫుల్ పోస్టర్‌తో షణ్ముఖ

వైవిధ్యమైన చిత్రాలను, విభిన్నమైన కథలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తుంటారు. ఆ కోవలోనే రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ చిత్రం షణ్ముఖ. పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్ ఈ పోస్టర్ అందరిలోనూ ఆసక్తిని రేపుతుంది. ఈ చిత్రంలో పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా ఆది నటిస్తున్న విషయం తెలిసిందే. పోలీస్‌డ్రెస్‌తో ఆది పవర్‌ఫుల్‌గా కనిపిస్తుండగా, ఆయన వెనకాల షణ్ముఖ సుబ్రహ్మణ స్వామి కనిపించడం, పోస్టర్ చూసిన అందరిలోనూ పాజిటివ్ వైబ్ కనిపిస్తుంది.





## సామజవరగమన సుందరికి సూపర్ ఛాన్స్

శ్రీవిష్ణు హీరోగా వచ్చిన సామజవరగమన ఎంత పెద్ద హిట్టో తెలిసిందే. పెద్దగా అంచనాలు లేకుండా వచ్చి సర్ప్రైజ్ బ్లాక్ బస్టర్ కొట్టిన ఈ సినిమా ద్వారా పరిచయమైన హీరోయిన్ రెబ మోనికా జాన్ అందంతో పాటు అభినయం పరంగానూ ప్రేక్షకులను మెప్పించింది. ఇప్పుడు మళ్ళీ శ్రీవిష్ణుతోనే ఒక క్రైమ్ థ్రిల్లర్ లో భాగం పంచుకుంటోంది. దాదాపు షూటింగ్ పూర్తి కావొస్తున్న ఈ క్రైమ్ థ్రిల్లర్ కు హుసేన్ షా కిరణ్ దర్శకత్వం వహిస్తున్నాడు.

మలయాళం, తమిళం, కన్నడలో చెరో సినిమా చేస్తున్న రెబ మోనికా జాన్ కు సూపర్ ఆఫర్ తలుపు తట్టినట్టు టాక్. ఎందుకంటే ఇది ఆషామాషీ అవకాశం కాదు. సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న కూలీ షూటింగ్ ఇటీవలే హైదరాబాద్ లో మొదలైన సంగతి తెలిసిందే. ఫస్ట్ షెడ్యూల్ లో ముఖ్యమైన సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఇందులో ఒక కీలక పాత్రను రెబ మోనికా జాన్ కు ఆఫర్ చేసినట్టు చెన్నై టాక్. అధికారికంగా ఖరారు చేయలేదు కానీ లీకైన సోర్స్ ని బట్టి చూస్తే నిజమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అలాని రజనికి జోడిగా మాత్రం కాదట. ఒక యువ హీరోకు జంటగా కథను మలుపు తిప్పే క్యారెక్టర్ ని లోకేష్ ఇచ్చాడని అంటున్నారు. అనౌన్స్ మెంట్ వచ్చేదాకా వేచి చూడాలి. ఇది నిజమైతే మాత్రం మోనికా జాన్ కు జాక్ పాట్ తగిలినట్టే. గతంలో ఓ మూడు తమిళ సినిమాలు చేసినా ఆమెకు పెద్ద గుర్తింపు రాలేదు. కానీ రజని మూవీ అందులోనూ లోకేష్ లాంటి డైరెక్టర్ అయితే చెప్పదేముంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న కూలిని సినిమాటిక్ యునివర్స్ లో భాగంగా కాకుండా విడిగా తీస్తున్నారు.



## ఆందోళన కలిగిస్తున్న అజిత్ తెలుగు మార్కెట్

తలా అని అభిమానులు పిలుచుకునే అజిత్ కు తెలుగులోనూ ఒకప్పుడు మంచి ఫాలోయింగ్ ఉండేది. వాలి, ప్రేమలేఖ లాంటివి కమర్షియల్ గా టాలీవుడ్ లో మంచి విజయాలు నమోదు చేసుకున్నాయి.కానీ ఆ తర్వాత అజిత్ నిర్మాతలు ఇక్కడ ఫోకస్ పెట్టకపోవడంతో ఆయన డబ్బింగ్ సినిమాలు క్రమంగా తగ్గిపోవడం మొదలైంది. విశ్వాసం, వివేకం లాంటివి తమిళంలో ఎన్ని రికార్డులు బద్దలు కొట్టినా ఇక్కడ మాత్రం యావరేజ్ అయ్యాయి. వలిమై, తెగింపు కూడా అంతంత మాత్రంగానే ఆడాయి. విజయ్ లాగా అజిత్ సరైన సమయంలో మన ఆడియన్స్ పల్స్ పట్టుకోలేదు. ఇప్పుడిది అజిత్ కొత్త సినిమా విదాముయార్చి మీద ప్రభావం చూపిస్తోందని ట్రేడ్ న్యూస్. దసరా లేదా దీపావళికి విడుదల చేసే ఉద్దేశంతో నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ దానికి అనుగుణంగా ప్లాన్ చేస్తోంది. త్రిష హీరోయిన్ గా నటించిన ఈ యాక్షన్ డ్రామాలో అజిత్ కారు స్టంట్స్ చేస్తూ నిజంగానే ప్రమాదానికి గురి కావడం కొన్ని నెలల క్రితం సంచలనం రేపింది. మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చికి తెలుగు డిస్ట్రిబ్యూటర్లు, ప్రొడ్యూసర్ల నుంచి ఆశించిన స్థాయిలో ఆఫర్లు రావడం లేదట. అందుకే బిజినెస్ క్లోజ్ చేయలేకపోతున్నారని అంతర్గత సమాచారం. ఇదే లైకా నిర్మిస్తున్న భారతీయుడు 2 ఫలితం చూశాక అప్పుడు విదాముయార్చి ధరను నిర్ణయించాలని ఇక్కడి పంపిణీదారులు భావిస్తున్నారు. లాల్ సలామ్ కు సంబంధించిన సెటిల్మెంట్స్ కూడా ఇంకా పూర్తవ్వలేదట. ఇదిలా ఉంచితే అక్టోబర్ 10న సూర్య కంగువాతో తలపడాలని అజిత్ నిర్మాతలు ఆలోచిస్తున్నట్టు వచ్చిన వార్త కొంత ఆందోళన రేకెత్తిస్తోంది.